క్లుప్తంగా

పట్టువస్త్రాలు సమర్పించనున్న కలెక్టర్

కాణిపాకం: కాణిపాక శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వం తరపున కలెక్టర్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. శనివారం బ్రహ్మోత్సవం ప్రారంభం కాగా ఉదయం కలెక్టర్ ఊరేగింపుగా వెళ్లి స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

నేత్రదానంపై అపోహలొద్దు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డాక్టర్లు

ఐరాల: నేత్రదానంపై అపోహలు వీడాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను పీహెచ్‌సీ వద్ద గురువారం ఆవిష్కరించిన అనంతరం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ఈ నెల 8వ తేదీతోజాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ముగుస్తాయన్నారు. ఎవరైనా మరణిస్తే వారి కుటుంబ సభ్యులు నేత్రదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. తద్వారా కంటి చూపు కోల్పోయిన వారికి తిరిగి చూడగలిగే అవకాశాన్ని కల్పించినవారవుతారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పూర్ణలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం



విరాళాలు సేకరిస్తున్న విద్యార్థులు

పూతలపట్టు: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వరదబాధితుల కోసం పరిసర ప్రాంతాల్లో విరాళాలు సేకరించారు. విరాళాల రూపంలో వచ్చిన రూ.40 వేలను ప్రిన్సిపల్ రమేష్ తరపున సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేశారు.

ఎమ్మెల్యే ఆదిమూలంను అనర్హుడిగా ప్రకటించాలి

చిత్తూరు కార్పొరేషన్: సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఆదిమూలంను అనర్హుడిగా ప్రకటించాలని వైఎస్సార్‌సీపీ మాజీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గాయత్రీదేవి డిమాండ్ చేశారు. ఆమె గురువారం మీడియాతో మాట్లాడుతూ ఒక బాధ్యత గల పదవిలో ఉన్నప్పుడు నలుగురికి ఆదర్శంగా ఉండాలన్నారు. మహిళ పై ఇలాంటి దుశ్చర్యకు పాల్పడటం బాధాకరమన్నారు. ఆదిమూలం చేసిన తప్పుకు ఆయన్ను ఎమ్మెల్యేగా అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా గురుపూజోత్సవం



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న డీవైఈఓ

పూతలపట్టు: కేంద్రంలోని పీఆర్సీ కార్యాలయంలో ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డీవైఈఓ చంద్రశేఖర్ మాట్లడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర గురువులేదన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు అధ్యాపకులను సన్మానించారు. ఎంపీపీ కుమారి, ఎంపీడీఓ ధనలక్ష్మీ, ఎంఈఓలు కోటేశ్వరరావు, మధుసూదన్‌రెడ్డి, విశ్రాంత ఎంఈఓ కృష్ణారెడ్డి, జిల్లా వైఎస్సార్ సీపీ మహిళా కార్యదర్శి గౌహతిరెడ్డి, నాయకులు చంద్రమౌళి, అధ్యాపకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చవితి సందడి



విక్రయానికి ఉంచిన భారీ వినాయక విగ్రహాలు



కాణిపాకం: వినాయక చవితిని పురస్కరించుకుని గణనాథుడి విగ్రహ అమ్మకాలు జోరందుకున్నాయి. చిత్తూరు నగరంలోని పలు చోట్ల షెడ్లు ఏర్పాటు చేసుకుని చిన్న విగ్రహాల నుంచి భారీ విగ్రహాల వరకు తయారు చేసి అమ్మకాలకు పెట్టారు. ముంబాయి తరహాలో ప్రతిమలను ఆకట్టుకునేలా చేశారు. ఈ విగ్రహాలకు భలే డిమాండ్ ఏర్పడింది. ఈ ప్రతిమలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రధానంగా పుష్ప వినాయకుడి బొమ్మలు అమ్ముడు పోతున్నాయి. చవితికి ఒక్క రోజు మాత్రమే ఉండడంతో ముందస్తుగా ఆర్డర్లు ఇచ్చినవారు అప్పటికప్పుడే విగ్రహాలు కొనుగోలు చేసే వారితో అమ్మక కేంద్రాలు కిటకిటలాడుతున్నాయి. ఇక చాలా చోట్ల మండపాలకు గణనాథులు చేరుకున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో పండుగ సందడి నెలకొంది.

తాత్కాలిక విద్యుత్

చిత్తూరు కార్పొరేషన్ : వినాయక చవితి ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. పల్లె పల్లెలో వీధి వీధిలో మండపాలు ఏర్పాటు చేసి విద్యుత్‌ను వినియోగించుకుంటారు. భక్తులందరూ మండపాల ఏర్పాటులో అందరూ తలమునకలయ్యారు. ఉత్సవాల నేపథ్యంలో మండపాలకు తాత్కాలిక విద్యుత్ సరఫరాను తక్షణమే ఇచ్చే విధంగా ట్రాన్స్‌కో అధికారులు ఏర్పాటు చేశారు. దీనిపై మండపాల నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలని ప్రకటించారు.

మండపాలకు రుసుం చెల్లింపులు ఇలా..

వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మండపాలకు తాత్కాలిక రుసుం వివరాలను అధికారులు ప్రకటించారు. పదిరోజుల పాటు 500 వాట్స్‌కు దరఖాస్తు రుసుం రూ.100, విద్యుతు రుసుం రూ.1000, మీసేవా లేదా సచివాలయలో రుసుం రూ.50 కలిపి మొత్తం రూ.1150 కట్టాలి. వెయ్యి వాట్స్‌కు రూ.2400, 1500 వాట్స్‌కు రూ.3150, 2000 వాట్స్‌కు రూ.3900, 2500 వాట్స్‌కు రూ.4650, 3000 వాట్స్‌కు రూ.5400, 3500 వాట్స్‌కు రూ.6150, 4000 వాట్స్‌కు రూ.6900, 5000 వాట్స్‌కు రూ.8400, 6000 వాట్స్‌కు రూ.9900, 10000 వాట్స్‌కు రూ.15,850 మొత్తం చెల్లించాలి.

జిల్లాలో 15వేల మండపాలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మండపాల ఏర్పాటు పనులు ప్రారంభించారు. మండపాలు పెట్టి వినాయకుడిని ప్రతిష్ఠించే పనుల్లో తలమునకలయ్యారు. తొలిరోజు నుంచి నిమజ్జనం వరకు సీరియల్ లైట్స్, పాటలు పెట్టనున్నారు. జిల్లా వ్యాప్తంగా 15వేల పైగా మండపాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు అంచనా వేశారు. విద్యుత్ చౌర్యం, అధిక లోడ్ నివారణకు తాత్కాలిక అనుమతులు తప్పనిసరి చేశారు.

బ్రహ్మోత్సవం బ్రహ్మాండంగా చేద్దాం

- ఇబ్బంది లేకుండా కాణిపాక బ్రహ్మోత్సవ ఏర్పాట్లు
- భక్తులకు అనుగుణంగా సౌకర్యాల కల్పన
- 'సాక్షి'తో ఈఓ గురుప్రసాద్



కాణిపాకం: కాణిపాక బ్రహ్మోత్సవాన్ని భక్తులు, ఉభయదారులు, అధికారుల సహాయ సహకారాలతో బ్రహ్మాండంగా నిర్వహిస్తామని ఈఓ గురుప్రసాద్ చెప్పారు. శనివారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గురువారం సాక్షితో మాట్లాడారు.

సాక్షి ప్రశ్న: బ్రహ్మోత్సవాలకు ఎంత మంది భక్తులు రావచ్చు?

ఈఓ: 21 రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలకు దేశం నలుమూలల నుంచి అధిక సంఖ్యలతో వస్తారు. వినాయకచవితి రోజు బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండంతో అదే రోజు భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. సుమారు 80 వేల మంది భక్తులు స్వామి దర్శనం కోసం రావచ్చని మా అంచనా. అలాగే రథోత్సవం, పుష్పపల్లకి, కల్పవృక్ష వాహనం, తెప్పోత్సవం రోజు భక్తులు రద్దీ అధికంగా ఉంటుంది. దీనికి అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాం

సాక్షి: మీ ప్రణాళిక ఏమిటి?

ఈఓ: కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటున్నాం. ప్రధానంగా ఆరు శాఖలు ఈ ఉత్సవంలో కీలకం. మిగిలిన అన్ని శాఖలు కూడా ముఖ్యమే, సుమారు 500 మందికిపైగా అధికారులు, సిబ్బంది 21 రోజుల పాటు పనిచేయనున్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా చూడడమే ధ్యేయం.

సాక్షి: ఏర్పాట్లు ఎలా?

ఈఓ: భక్తుల సౌకర్యార్థం చిత్తూరు, పుంగనూరు, పుత్తూరు, తిరుపతి, పలమనేరు, కుప్పం, ఇతర ప్రాంత్రాలతో పాటు వేలూరు, కర్ణాటక ప్రాంతాల నుంచి బస్సులు రాకపోకలు సాగిస్తాయి. భక్తులకు అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించనున్నాం. 200 గదులున్నాయి. పనిచేసే అధికారులు, సిబ్బంది కోసం 100 గదులు కేటాయించాం. మరో వంద గదులు భక్తులకు సౌకర్యార్థంగా ఉంచాం. అన్నదానం, ప్రసాద వితరణ కొనసాగుతుంది. వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా ముందస్తు ప్రణాళికతో స్థలం కేటాయించాం.

సాక్షి: నిఘా, భద్రతపై ?

ఈఓ: పోలీసు శాఖ సహకారంతో అన్ని చోట్ల సీసీ కెమెరాలు బిగించాం. మరికొన్ని చోట్ల కొత్తగా ఏర్పాటు చేశాం. అడుగడుగునా నిఘా ఉంటుంది. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. దీంతో పాటు పోలీసులు, ఆలయ సిబ్బంది కూడా పర్యవేక్షణలో ఉంటారు హెల్ప్ లైన్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నాం.

సాక్షి: భక్తులకు ఏం చెప్పాలనుకుంటున్నారు?

ఈఓ: ఆలయ సిబ్బంది అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని ప్రధానంగా భక్తుల నుంచి ఫిర్యాదులొస్తున్నాయి. ఇవి జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. భక్తులు కూడా సహకరించాలి. ఉభయదారులు కూడా తోడ్పాటునివ్వాలి. 27వ తేదీతో ఉత్సవాలు ముగుస్తాయి. అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేస్తాం.

గ్రామీణులకు మెరుగైన వైద్యం





ఐరాల: వైద్యసేవలందిస్తున్న డాక్టర్ పూర్ణలత, తవణంపల్లె: రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ వినయ్‌కుమార్

తవణంపల్లె: పల్లెల్లోని నిరుపేదలకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారులు వినయ్‌కుమార్, మోహన్‌వేలు అన్నారు. మండలంలోని నల్లిశెట్టిపల్లె, గోవిందరెడ్డిపల్లెలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరంలో 85 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, బీపీ, షుగర్ వాధిగ్రస్తులకు పరీక్షలు చేశారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరుచుకోవాలని సూచించారు. దోమకాటుకు గురికాకుండా దోమ తెరలు వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లె ప్రజలకు మెరుగైన వైద్యం

ఐరాల: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందివ్వడమే తమ లక్ష్యమని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ పూర్ణలత అన్నారు. మండలంలోని ఇరువారంపల్లెలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహనంలో గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం దీర్ఘకాలిక రోగుల ఇళ్ల వద్దకే వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో తెలుసుకున్నారు. ప్రతి నెలా 9వ తేదీ ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ సురక్ష ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు అందిస్తున్న వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అక్రమ తొలగింపులు సహించం

చిత్తూరు కలెక్టరేట్: కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమ తొలగింపులు సహించేది లేదని ఏపీ వెలుగు వీఓఏ సంఘం, సీఐటీయూ నాయకులు హెచ్చరించారు. గురువారం ఆ అసోసియేషన్ నాయకులు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం డీఆర్‌డీఏ పీడీ తులసి వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రన్ మాట్లాడుతూ, వీఓఏలకు ఆరు నెలల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలన్నారు. వీఓఏలను తొలగించడం దారుణమని నిరసించారు. అక్రమంగా తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు రాజశేఖర్, శ్రీధర్‌బాబు, నాగరాజు పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది' పోస్టర్ల ఆవిష్కరణ

తవణంపల్లె: మండల కేంద్రంలో గురువారం పొలం పిలుస్తోంది పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, మార్కెటింగ్, పశుసంవర్ధకశాఖలతో పాటు శాస్త్రవేత్తలు పాల్గొని పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రతి మంగళ, బుధవారాల్లో రెండు గ్రామాల చొప్పున పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని వివరించారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి తగు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఓ ప్రవీణ్, తహసీల్దార్ సుధాకర్, హౌసింగ్ ఏఈ శ్రీధర్, ఏపీఎం రవి, ఏపీఓ లలిత, మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్‌నాయుడు, టీడీపీ నేతలు దిలీప్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతోనే నవ సమాజం



చిత్తూరు మండలం ఉత్తమ ఉపాధ్యాయులను అభినందిస్తున్న ఎంఈఓ సెల్వరాజ్



బృందావన్ పాఠశాల గురుపూజోత్సవంలో ఉపాధ్యాయులు

చిత్తూరు కలెక్టరేట్: ఉపాధ్యాయులతోనే నవనిర్మాణ సమాజం సాధ్యమవుతుందని ఎంఈఓ సెల్వరాజ్ అన్నారు. నగరంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో చిత్తూరు అర్బన్, రూరల్ మండలాల గురుపూజోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని చెప్పారు. అనంతరం మండల పరిధిలో 10 మంది ఉత్తమ ఉపాధ్యాయులను దుశ్శాలువతో సత్కరించి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 మోహన్, ఏఎస్‌ఎం సౌందరరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా.జీవనజ్యోతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలకు మార్గదర్శకులని చెప్పారు. విద్యార్థుల వ్యక్తిత్వం, ఆలోచన విధానాలను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర చాలా కీలకమని తెలిపారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అర్థం చేసుకుని విద్యార్థులకు అత్యుత్తమ బోధన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మీరాసాహెబ్, అకడమిక్ కో-ఆర్డినేటర్ భాను ప్రకాష్, బీకాం ఇన్‌చార్జి శరవణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాతలు

గురువులు నవ సమాజ నిర్మాతలని బృందావన్ సీబీఎస్‌ఈ పాఠశాల చైర్‌పర్సన్ శైలజ అన్నారు. సంతపేటలోని ఆ పాఠశాలలో గురువారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ వృత్తిని బరువుగా కాకుండా బాధ్యతగా ముందుకు తీసుకెళ్తారని తెలిపారు. ఆ పాఠశాలలో టీచర్లకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల డైరెక్టర్ ప్రియా పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలకు: కలెక్టర్



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

చిత్తూరు కలెక్టరేట్: ఉన్నత శిఖరాలు చేరుకోవాలంటే విద్య చాలా ముఖ్యమని కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ అన్నారు. నగరంలోని మిట్టూరులో ఉన్న విజయం కళాశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దీనికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ యువత సేవా దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో విద్యార్థులు రక్తదానం చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. దినసరి కూలీలు, తోపుడు బండ్లలో వ్యాపారం చేసుకునే వారికి ఆరుగురికి తోపుడు బండ్లను అందజేశారు. కార్యక్రమంలో విజయం విద్యాసంస్థల చైర్మన్ తేజోమూర్తి, రెడ్‌క్రాస్ చైర్మన్ రమేష్ పాల్గొన్నారు.

గురువులకు ఘన సత్కారం



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే మురళీ మోహన్

తవణంపల్లె: నవ సమాజ నిర్మాతలు గురువులేనని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఎమ్మెల్యే, ఎంఈఓలు పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విరమణ పొందిన, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓలు హేమలత, త్యాగరాజులరెడ్డి, తహసీల్దార్ సుధాకర్ పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళి



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులను సన్మానిస్తున్న విద్యార్థులు

బంగారుపాళెం: ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురువారం మండలంలోని విద్యాలయాల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ సమావేశ భవనంలో రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు సర్వేపల్లె రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఎంపీపీ అమరావతి, జెడ్పీటీసీ సోమశేఖర్ ప్రసంగించారు. అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. తహసీల్దార్ బాబురాజేంద్రప్రసాద్, ఎంపీడీవో శివశంకర్, ఎంఈఓలు నాగేశ్వర్‌రావు, రమేష్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సారా స్థావరంపై పోలీసుల దాడులు



సారా ఊటను ధ్వంసం చేస్తున్న గుడిపాల పోలీసులు

గుడిపాల: 30 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని 600 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేసినట్లు గుడిపాల ఎస్‌ఐ రామ్మోహన్ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాలు..గురువారం వెంగమాంబపురం పంచాయతీ వెంకటాపురం అటవీప్రాంతంలో సారా కాస్తున్నట్లు తమకు సమాచారం అందడంతో ఎస్‌ఐ తన సిబ్బందితో దాడులు చేశారు. పోలీసులను గమనించి అక్కడ సారా తయారీదారులు పారిపోయారు. సంఘటనా స్థలంలో 30లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. డ్రమ్ముల్లో ఉన్న 600 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేశారు. పారిపోయిన వారిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఎస్‌ఐ చెప్పారు.

ఉత్తమ ఉపాధ్యాయులు వీరే

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో ఉత్తమ గురువులుగా ఎంపికైన వారికి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, నగర మేయర్ అముద, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే థామస్ చేతుల మీదుగా చిత్తూరు, పూతలపట్టు నియోజకవర్గాల ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు.



చిత్తూరు నియోజకవర్గం: అవార్డు అందుకుంటున్న భారతి



అరుణ్‌కుమార్, ఐరాల | భాస్కరరావ్, యాదమరి | హసన్‌బాషా - హెచ్‌ఎం, లత, కాలేషామస్తాన్, రమేష్‌బాబు, మంజుల, హెసానుల్లా, చిత్తూరు



త్రివేణి, షహనాజ్, జగన్నాథరెడ్డి, యాదమరి, శ్రీనివాసన్, సిద్ధయ్య శెట్టి, నాథముని, పూతలపట్టు, షంషీర్‌ఖాన్, బంగారుపాళ్యం, భువనేశ్వరరెడ్డి, తవణంపల్లి



సుశీలమ్మ తవణంపల్లి, శేఖర్, జానకీ, జయశ్రీ, సుశీల యాదమరి, మార్కొండయ్య బంగారుపాళ్యం, జ్ఞానశేఖర్, పూతలపట్టు, కోమల బంగారుపాళ్యం



సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry 9381287629

Real Estate

PLOT FOR SALE

■ గూడూరు నుండి వెంకటగిరి రోడ్డు TNR గార్డెన్ శివప్రసాదు ఫాంల్యాండ్. 25ఎకరాల మామిడి తోట మెయిన్ రోడ్ ఆనుకొని అం॥ 26,000/-. అన్ని ప్లాట్లు 60 అంకణాలు. సెల్: 86734 75089.

RENT

■ Scientific with FCI Specification 26500 Sqft Warehouse space available for Rent PCR Warehousing Ltd., D.No.3-147, Guravarajupalli, Tirupati-Srikalahasti Road, Renigunta-517520, Dist: Chittoor, Andhra Pradesh, ✆ 98490 46567, Email: pcrayulu@gmail.com, Web pcrgroup.in

WANTED

■ తిరుపతి ప్రాంతములో కోటి రూపాయలలో ఖాళీ స్థలం లేదా కట్టిన ఇల్లు లేదా షాప్ రూం కావలెను. క్యాష్ నాలుగు రోజులలో ఇవ్వబడును. 9491738415.

Services

■ ఫింగో ఎంటర్‌ప్రైజెస్ అన్ని రకాల వ్యాపార ప్రాజెక్టులను అందిస్తుంది వ్యక్తిగత, వ్యవసాయ, విద్య DMAస్వాగతం, జీతం+కమీషన్, ✆ 9266809540.

Wanted

■ కర్ణాటకవారి నందిని డైరీ ప్రొడక్ట్ (పాలు, పెరుగు, ఐస్‌క్రీంEtc.) మార్కెటింగ్‌మేనేజర్స్, ఏజెంట్స్ తిరుపతి తిరుమలలో కావలెను. జీ.50వేల-70వేల వరకు. టార్గెట్స్ ఉంటుంది. 7329924999, 9652680922.

■ Wanted Male and Female work for MNC company Qul 10th to degree sal 15k to 25k Cont: 9030612463 (Work from Home available)

■ మీ ఇంటివద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి న్యూ రికార్డ్స్ రాయటం స్త్రీ పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం 12,000/-. ఫోన్ : 70756 56208

■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు ఇంటి / వంట పనికి వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి+భోజనం. జీతం 20K. ఫోన్: 8977639662, 8977639663

■ కస్తూరిబ్బా కాదుVIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు, ఫ్రీ రూమ్+భోజనం. HYD. 8817512135.

■ Wanted Secretary Wanted at Sri Vidya Learning Centre, English & Telugu (Speaking / Typing) Must. Location : Kanchi. Accommodation, Meals Provided. Salary Based on Qualifications. Call: +91 6302398399

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970

గమనిక